నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్కు నిర్మాణ పనులను సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఏఐ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, ముజీబ్, పోశెట్టి గౌడ్, బాబునాయక్, రాజేందర్, అహ్మద్ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతిని కాపాడాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

కూకట్‌పల్లి: వామపక్ష పార్టీల పిలుపు మేరకు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా సోమవారం కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం, సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ, సీనియర్ నాయకులు బీఎస్ సుదర్శన్ మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధవాతావరణాన్ని సృష్టించి తన ఆయుధాలను యథేచ్ఛగా అమ్ముకోవటం కోసం అమాయక ప్రజల ప్రాణాలను అమెరికా బలితీసుకుంటుందన్నారు. గల్ఫ్ దేశాలను యుద్ధం ద్వారా అణిచివేసి ఆయిల్‌పై పెత్తనం చెలాయించడం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఖండించాలన్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న సంఘటనలను ఉపయోగించుకొని ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకొనేటట్లు ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.శంకర్, రాజశేఖర్, చెన్న కేశవులు, ధర్మారావు, కృష్ణ నాయక్, శంకర్, చంద్రశేఖర్, సీపీఐ నాయకులు మనోజ్‌చారి, చంద్రమ్మ, లక్ష్మి, సుధాకర్ తదతరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వడం అభినందనీయం



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

ఆల్విన్‌కాలనీ: కాలనీ అభివృద్ధిలో అసోసియేషన్లు భాగస్వాములవ్వడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్‌ను ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, రాంకీ పెరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, సభ్యులు భాస్కర్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరిస్తా



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తి పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, సూపర్‌వైజర్ ఓం ప్రకాష్ , కాలనీ వాసులు రత్నప్రసాద్, యాదిరెడ్డి, రామకోటేశ్వరరావు, వెంకట్‌రావు, కృష్ణమూర్తి, హనుమంతు రాజు, బాబురావు, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్ చౌదరి, బసవ లింగయ్య, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. టౌన్‌ప్లానింగ్ 2, ఇంజినీరింగ్ 1, పార్కు 1, డీపీఓ 2 మొత్తం ఆరు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

బాలానగర్: బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం చంటిరెడ్డి(28) ఇంద్రానగర్‌లో నివాసం ఉంటూ వాటర్ ప్రూఫ్ వర్కు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం స్కూటీపై బాలానగర్ క్రాస్ రోడ్డు వైపు వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలపాలైన చంటిరెడ్డిని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్కారు బడులకు కొత్త సార్లు..!

- ఈ నెల 9న నియామకపు పత్రాలు అందజేత
- దసరా తర్వాత విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులు
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 109 పోస్టులకు..
- 212 మంది అభ్యర్థుల గుర్తింపు



సాక్షి,సిటీబ్యూరో: ప్రభుత్వ పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులు రానున్నారు. ఇందుకోసం జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి డీఎస్సీ–2024 ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణపత్రాల పరిశీలన పూర్తయింది. మల్కాజిగిరి జడ్పీటీహెచ్‌ఎస్ (బాలుర) పాఠశాలలో ఈ నెల 1 నుంచి ఎస్‌జీటీ 1:3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. మొదటిరోజు 1:3 ప్రకారం ఎంపికైన జాబితా విడుదల ఆలస్యం నేపథ్యంలో 2 నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులు పరిశీలన కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టారు. ఇందులో ఎంఈఓలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 109 పోస్టులకు 226 మంది అభ్యర్థుల ధ్రువీకరణపత్రాలను పరిశీలించగా, 212 మంది అర్హత సాధించినట్లు సమాచారం. ఇందులో 1:1 ప్రకారం అర్హుల జాబితాను రూపొందించి జిల్లా విద్యాశాఖ ప్రభుత్వానికి నివేదించనుంది.

ఈ నెల 9న నియామక పత్రాలు అందజేత..

దసరా సెలవుల నేపథ్యంలో ఈ నెల 15న పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ధ్రువీకరణపత్రాల పరిశీలన పూర్తి కావడంతో అర్హులైన వారికి ఈ నెల 9న నియామక పత్రాలు అందజేయనున్నారు. నూతన ఉపాధ్యాయులు దసర సెలవుల అనంతరం విధుల్లో చేరి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించనున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న చాలా మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు ఎస్‌ఏలుగా ప్రమోషన్ పొందడంతో ఆయా చోట్ల ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ప్రస్తుతం డీఎస్సీ ద్వారా ఖాళీల భర్తీ జరుగుతుండడంతో ఉపాధ్యాయుల కొరత చాలా వరకు తీరనున్నది. మరోవైపు సర్దుబాటు ప్రక్రియ చేపట్టే అవకాశముండడంతో విద్యా వ్యవస్థ ఇక గాడినపడనున్నది.

109 పోస్టుల భర్తీ కోసం...

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఖాళీ స్థానాల్లో భాగంగా 1:3 నిష్పత్తి ప్రకారం గుర్తించిన అభ్యర్థుల జాబితా ఇలా ఉన్నట్లు తెలుస్తోంది. మేడ్చల్ జిల్లాలో 109 ఖాళీలకు 1:3 నిష్పత్తిలో 212 మంది అర్హత సాధించిన అభ్యర్థులను గుర్తించారు. వాటి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని 51 ఎస్జీటీ ఖాళీలకు గాను 1:3 నిష్పత్తి ప్రకారం 107 మంది అభ్యర్థులను, 26 ఎస్‌ఏ పోస్టులకుగాను 78 మంది, 8 ఎల్‌పీ పోస్టులకు గానూ 24 మందిని, ఒక పీఈటీ పోస్టుకు గానూ ముగ్గురిని గుర్తించినట్లు సమాచారం. అలాగే 1:1 నిష్పత్తి ప్రకారం తుది జాబితాను రూపొందించి జిల్లా విద్యాశాఖ మంగళవారం లోగా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్హులైన వారికి నియామకపు పత్రాలను ప్రభుత్వ పెద్దలు అందజేయనున్నారు.

కాళ్లు, చేతులు కట్టేసి.. కృష్ణానదిలో పడేసి..

- డబ్బులు ఎగ్గొట్టేందుకు హత్య
- ఐదుగురి రిమాండ్



జీడిమెట్ల: తనకు ఇవ్వాల్సిన డబ్బులను అడిగినందుకు ఓ వ్యక్తిని హత్యచేసిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుంకుంది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతారావు, జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్‌తో వివరాలు వెల్లడించారు. ఈస్ట్ సాయినగర్ ఆల్విన్‌కాలనీకి చెందిన కోయ వెంకటప్పన్నరెడ్డి (54) 2021– 22లో కాకినాడ ఓడరేవు వద్ద చిత్తూరు జిల్లా కల్కూరి మండలానికి చెందిన బేతిన ద్వారకానాథ్‌రెడ్డితో కలిసి క్యాటరింగ్ చేస్తుండగా ఇద్దరి మధ్య డబ్బు లావాదేవిల్లో గొడవలు మొదలయ్యాయి. వెంకటప్పన్నరెడ్డికి ద్వారకానాథ్‌రెడ్డి రూ.28 లక్షలు బాకీ పడ్డాడు. ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ద్వారకానాథ్ కాకినాడ నుంచి మరో ప్రాంతానికి వెళ్లిపోగా వెంకటప్పన్నరెడ్డి నగరానికి వచ్చి బాలానగర్‌లోని మెగా కంపెనీలో ఏజీఎంగా ఉద్యోగంలో చేరాడు. ఇటీవల ద్వారకానాథ్‌రెడ్డి తిరుపతిలో ఉన్నట్లు తెలుసుకున్న వెంకటప్పన్న అక్కడికెళ్లి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయగా చెక్కులు ఇచ్చాడు. ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో అప్పటి నుంచి తన డబ్బులు ఇవ్వాలని ద్వారకానాథ్‌పై ఒత్తిడి చేయసాగాడు.

రెండు సార్లు నగరానికి వచ్చి..

ఎలాగైన వెంకటప్పన్నను హత్యచేసి డబ్బులు ఎగ్గొట్టాలని ద్వారకానాథ్ నిర్ణయించుకుని తిరుపతి నుంచి కొంతమందిని తీసుకుని ఈ నెల 1న నగరానికి వచ్చాడు. అతడు అనుకున్న ప్లాన్ సక్సెస్ కాకపోవడంతో వెళ్లిపోయాడు. మూడ్రోజుల తర్వాత కడప జిల్లా వెంపల్లికి చెందిన బసిరెడ్డి సుధాకర్‌రెడ్డి (59), పాశం ప్రసాద్ (36), కడప జిల్లా వల్లూరుకు చెందిన బుసుపాటి కిరణ్‌కుమార్ (30), చెన్నూరుకు చెందిన గడ్డం వెంకట సుబ్బయ్య (25), పాత కడపకు చెందిన అన్నిక మణికంఠ (25)తో కలిసి తన మహీంద్రా కారులో (ఏపీ 31డీఎం 8512) వచ్చి 4న మైత్రినగర్‌లో వెంకటప్పన్నరెడ్డిని బలవంతంగా తీసుకెళ్లి క్లోరోఫాం ఇవ్వడంతో స్పృహ కోల్పోయాడు. అనంతరం వెంకటప్పన్నను కొత్తకోటకు తీసుకెళ్లి కాళ్లు, చేతులు కట్టేసి బీచుపల్లి బ్రిడ్జిపై నుంచి కృష్ణానదిలో పడేసి వెళ్లిపోయారు. రాత్రైనా వెంకటప్పన్నరెడ్డి ఇంటికి రాకపోవడంతో భార్య హేమ జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ ఉన్నతాధికారుల సలహాతో ప్రాథమిక ఆధారాలు సేకరించి చాకచక్యంగా నిందితులను పట్టుకుని విచారించగా.. వెంకటప్పన్నను కృష్ణానదిలో పడేసినట్లు ఒప్పుకున్నారు. పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం వెతకగా బూడిదపాడు వద్ద లభ్యమైంది. ద్వారకానాథ్‌రెడ్డి పరారీలో ఉండగా మిగతా ఐదుగురిని సోమవారం రిమాండ్‌కు తరలించారు.

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

బాలానగర్: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి భవన కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన కమలేష్ మేశ్రం(45) చింతల్‌లో నివసిస్తూ భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి ఫేజ్ 1లో నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి కిందపడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహ రాజు తెలిపారు.

బాలానగర్ ఇన్‌స్పెక్టర్‌గా నరసింహ రాజు



బాలానగర్: బాలానగర్ ఇన్‌స్పెక్టర్‌గా టి.నరసింహ రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న నవీన్‌కుమార్ రాజేందర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

‘మనూ’లో ముగిసిన జాతీయ సెమినార్

రెండు రోజుల పాటు కొనసాగిన సదస్సు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి సెమినార్ ముగిసింది. ‘చరిత్ర–ముస్లిం చరిత్రకారులు’అనే అంశంపై ఈ సెమినార్‌ను నిర్వహించారు. ‘మనూ’లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇస్లామిక్ స్టడీస్, ఇస్లామిక్ ఫిఖ్ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సాగిన ఈ సెమినార్‌లో వక్తలు మాట్లాడుతూ.. భారతదేశంలోని ముస్లిం చరిత్రకారుల చరిత్రపై అర్థవంతమైన, విద్యాసంబంధమైన అంశాలను వివరించారు. సమావేశానికి ‘మనూ’రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్ అధ్యక్షత వహించగా చరిత్ర ప్రొఫెసర్ దీపక్‌కుమార్, న్యూఢిల్లీలోని జామియామిలియా ఇస్లామియా సంస్కృతి విభాగం ప్రొఫెసర్ నిషాత్‌మంజార్ ప్రత్యేక ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయూసీఎస్ ప్రొఫెసర్ ఎస్‌ఎం అజీజుద్దిన్‌హుస్సేన్, ఇస్లామిక్ స్టడీస్ విభాగం అధిపతి ప్రొఫెసర్ మహ్మద్ హబీబ్, సెమినార్ కోఆర్డినేటర్ డాక్టర్ అతీఫ్‌ఇమ్రాన్, ప్రొఫెసర్ మహ్మద్ షాహిమ్‌అక్తర్, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఇర్ఫాన్ అహ్మద్, జెషన్‌సారా, అనీస్ అస్లామ్, ఇస్లామిక్ అధ్యయనకారులు, చరిత్ర నిపుణులు, ఉపాధ్యాయులు, పరిశోధనా పండితులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సద్దుల బతుకమ్మకు వైభవంగా ఏర్పాట్లు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట: సద్దుల బతుకమ్మ సందర్భంగా ఈ నెల 10న రంగధాముని చెరువు వద్ద వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం పోలీస్ శాఖ వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష బాబూరావు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డీసీ రమేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ శ్రీదేవి, ట్రాఫిక్ సీఐ ముత్తు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎలక్ట్రికల్ డీఈ స్వప్న, జలమండలి జీఎం ప్రభాకర్, శంషీర్, శిరీష, శానిటేషన్ సూపర్ వైజర్ డా.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయినపల్లి డివిజన్‌కు చెందిన కె. సత్యవతికి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో సోమవారం హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, సురేందర్‌నాయుడు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు ఎస్.రాములు, కార్యదర్శి బాల, కోశాధికారి ఆంజనేయులు, సలహాదారులు శుకృత్‌కుమార్, రాజ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆలయ నిర్వాహకులు తదితరులు

అందరి సహకారంతోనే పునర్నిర్మాణం

కూకట్‌పల్లి: అందరి సహకారంతో పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణం జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఆప్తమిత్రుడు యలమంచలి రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి దంపతులు స్వామివారికి రథం, సోలార్ కైంకర్యం, సహస్ర దీపారాధన మండపానికి సుమారు రూ.30 లక్షలు అందించారు. అమ్మవారికి వెండి ద్వారానికి సుమారు రూ.25 లక్షలను అందించారు. ఈ విధంగా మొత్తం సుమారు 55 లక్షల రూపాయలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా గోదా అమ్మవారి వెండి ద్వారం నిమిత్తం ఎమ్మెల్యే నవీన్‌కుమార్, ధరణి దంపతులు రూ.25 లక్షలను విరాళంగా అందించారని తెలిపారు. కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్

అమెరికాలోని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టెక్సాస్‌లో నివాసం ఉండే తెలంగాణ ప్రజలు ముఖ్యంగా కూకట్‌పల్లికి చెందిన వారు ఒక చోట చేరి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. టిక్కి గిరిబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టీడీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. తమ పూర్వీకుల నుంచి వచ్చిన ఆచారం ప్రకారం సంప్రదాయాన్ని కొనసాగించాలనే అమెరికాలో కూడా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. –కూకట్‌పల్లి





మూసాపేట ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద తూము శ్రావణ్‌కుమార్, అంబటి శ్రీనివాస్



భవానీ నగర్‌లో అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేసిన మహిళా భక్తులు



వేంకటేశ్వర నగర్‌లోని ఆలయ పూజలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



పర్వత్‌నగర్ చౌరస్తాలో .. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో భవానీమాతా అవతారంలో



అవంతినగర్‌తోట నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్న సమారాధన



భవానీనగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తదితరులు



ఎస్పీ బస్తీలో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో..

అమ్మవారి దర్శనం.. భక్తుల సంబరం

కూకట్‌పల్లి నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. వివిధ పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. –కూకట్‌పల్లి



జనప్రియ నగర్ అపార్టుమెంట్‌లో ..



మోతీనగర్ శంకరమఠంలోని ఇంద్రాణి దేవి అలంకరణలో..